# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్ 03.01.2025 | 24 క్యారెట్లు 83,456.00 | కిలో వెండి 1,05,678.00 | 30°C | సంపుటి:3 | సంచిక:72

www.vishalabharati.com




## చైనాలో కొత్త వైరస్ కలకలం

- రోగులతో కిక్కిరిసిన దవాఖానాలు
- ఆన్‌లైన్‌లో వీడియోలు వైరల్

విశాలభారతి, నేషనల్ బ్యూరో:


కరోనా విలయం నుంచి ఇప్పుడిప్పుడే ప్రపంచం కోలుకుంటున్న తరుణంలో మరో షాకింగ్ వార్త ప్రపంచదేశాలను కలవరపరుస్తున్నది. కరోనా వైరస్‌కు మూలమైన చైనాలో మరో మహమ్మారి

..మిగతా 2 లో

# అందరికీ రైతుభరోసా

## ఎలాంటి పరిమితులు లేవు





- భూమి సాగులో ఉంటే చాలు
- ఎన్ని ఎకరాలకైనా వర్తింపు
- 5 నుంచి 7వ తేదీ వరకు గ్రామసభల్లో దరఖాస్తుల స్వీకరణ
- మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సు
- సంక్రాంతి నుంచి రైతుల ఖాతాల్లో నగదు
- రేపు కేబినెట్‌లో తుది నిర్ణయం

**నూతన సంవత్సరం వేళ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి శుభవార్త చెప్పింది. పంట పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం అందిచ్చే రైతు భరోసా నిధులను 2025, జనవరి 14వ తేదీ నుండి రైతుల ఖాతాల్లో జమ చేయాలని సూత్రపాయంగా నిర్ణయం తీసుకుంది. సంక్రాంతి నుంచి అమలు చేయనున్న రైతుభరోసా పథకాన్ని పంటలు సాగుచేసే రైతులందరికీ వర్తింపజేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించింది. ఎన్ని ఎకరాలకైనా ఇవ్వాలని, ఎవరికీ భూపరిమితి పెట్టకూడదని, ఆదాయపన్ను చెల్లించేవారికీ ఆర్థికసాయం అందించాలని అభిప్రాయపడింది.**

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

యాసంగిలో 80 లక్షల ఎకరాల్లో రైతులు పంటలను సాగు చేస్తున్నారు. గత వానాకాలంలో పత్తి వేసిన 40 లక్షల ఎకరాలు కలిపి మొత్తం 1.20 కోట్ల ఎకరాలకు పథకం అమలు చేయాలని సూచించింది. పథకం కోసం గ్రామసభల్లో రైతుల నుంచి దరఖాస్తులను తీసుకోవాలని కోరింది. అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములను గుర్తించేందుకు అనుమతించింది. వ్యవసాయేతర భూములను పథకం నుంచి మినహాయించాలంది.రైతుభరోసాపై గురువారం సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క అధ్యక్షతన నిర్వహించిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో ఈ మేరకు సూత్రప్రాయ నిర్ణయాలు తీసుకున్నారు. ఉపసంఘం సభ్యులైన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబులతో పాటు రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,

..మిగతా 2 లో



## మీ పోరాటం అద్భుతం..

- మూసీమూటల వేట, లగచర్ల లడాయిని ఎదుర్కొన్నాం..
- కాంగ్రెను గద్దెదించేదాకా పోరాడదాం
- గులాబీ శ్రేణులకు కేటీఆర్ పిలుపు

2 లో

## అందరికీ ఒకటే న్యాయం

- పేద, ధనిక అనే తేడాలుండొద్దు
- ట్రాఫిక్, డ్రగ్స్ నియంత్రణలో ప్రత్యేకత చాటాలి
- ఠాణాకో క్యూఆర్ కోడ్.. స్కాన్ చేసి ఫిర్యాదులు
- మహిళల రక్షణకు పెద్దపీట వేయాలి
- పోలీసు ఉన్నతాధికారులకు సీఎం రేవంత్ దిశానిర్దేశం

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

న్యాయం అందరికీ సమానమేనని పేద, ధనిక తేడాలుండొద్దని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పేదవారైనా, ధనికులైనా ప్రభుత్వానికి అందరూ సమానమేనని, ఎట్టి పరిస్థితుల్లో న్యాయం ఏ ఒక్కరికీ చుట్టంగా వ్యవహరించకూడదని పోలీసు శాఖ ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా తనను కలిసేందుకు వచ్చిన వివిధ శాఖల ఉన్నతాధికారులకు



..మిగతా 2 లో

## మూడు నెలల్లో 300 ప్రైవేట్ వీడియోలు?

- సీఎంఆర్ కాలేజీలో సీక్రెట్ కెమెరాలు..
- ఆరుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- 12 సెల్ ఫోన్లు సీజ్ చేశామన్న ఏసీపీ
- కాలేజీ యాజమాన్యంపై మహిళా కమిషన్ సీరియస్
- సమగ్ర నివేదిక ఇవ్వాలని సైబరాబాద్ సీపీకి ఆదేశాలు
- హాస్టల్ వార్డెన్ ప్రీతి రెడ్డి అరెస్ట్..



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

హైదరాబాద్ నగర్ శివారు కండ్లకోయలో మాజీ మంత్రి మల్లారెడ్డికి సంబంధించిన.. సీఎంఆర్ ఇంజనీరింగ్ క్యాంపస్‌కు సంబంధించిన అమ్మాయిల హాస్టళ్లలోని బాత్రూమ్‌లలో కెమెరాలు పెట్టి సీక్రెట్‌గా వీడియోలు తీశారంటూ విద్యార్థులు ఆందోళన చేపట్టటం సర్వత్రా సంచలనంగా మారింది. ఈ విషయం జనవరి 1న రాత్రి వెలుగులోకి రావటంతో.. విద్యార్థులతో పాటు విద్యార్థి సంఘాలు కూడా పెద్ద ఎత్తున ఆందోళనకు దిగగా.. ఈ వ్యవహారంపై తెలంగాణ మహిళా కమిషన్ స్పందించింది. ఈ వ్యవహారాన్ని సుమోటోగా స్వీకరించిన

..మిగతా 2 లో

## 8, 9వ తేదీల్లో విచారణకు రావాల్సిందే

- మూడు వారాల గడువు కుదరదు
- ఫార్ములా ఈ–రేస్ కేసులో కీలక పరిణామం
- బీఎల్ఎన్‌రెడ్డి, అర్వింద్ కుమార్‌కు ఈడీ లేఖలు
- నిన్న విచారణకు డుమ్మా కొట్టిన బీఎల్ఎన్ రెడ్డి
- నేడు తానూ రాలేనన్న అర్వింద్ కుమార్




విశాలభారతి, స్టేట్ బ్యూరో:

రాజకీయంగా చర్చనీయాంశమైన ఫార్ములా ఈ రేసు కేసులో నిందితునిగా ఉన్న హెచ్ఎండీఏ విశ్రాంత చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి ఈడీ విచారణకు గైర్హాజరయ్యారు. ఈ మేరకు ఆయన అధికారులకు మెయిల్ పంపారు. మరో నిందితుడు అర్వింద్‌కుమార్ కూడా తనకు మరింత

..మిగతా 2 లో

## అన్నదాతలకు సున్నంపెట్టే యత్నాలు

- రైతుభరోసాకు షరతులు పెట్టడమేమిటి..?
- ఏడాదిలోనే సర్కార్‌పై పెరిగిన అసంతృప్తి
- నిత్యం రైతు క్షేమానికే పాటుపడిన కేసీఆర్
- స్థానిక ఎన్నికల్లో గులాబీజెండా ఎగరేద్దాం
- బోధన్ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్సీ కవిత



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

అందరి ఆకలితీర్చే రైతన్నలను ప్రభుత్వపరంగా ఆదుకోవాల్సిందిపోయి.. రైతుభరోసా పథకానికి నిబంధనలంటూ సీఎం రేవంత్‌రెడ్డి అన్నదాత లకు సున్నంపెట్టే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

..మిగతా 2 లో

## మంత్రుల అవినీతి బయటపెడతా

- కాంగ్రెస్ సర్కార్‌లో వేల కోట్ల కుంభకోణాలు
- 2 రోజుల్లో ఆధారాలన్నీ సమర్పిస్తా
- రైతు భరోసాపై కాలయాపన చేసేందుకు కుట్ర
- బీజేఎల్పీ నేత ఏలేటి సంచలన వ్యాఖ్యలు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణలో రూ.వేల కోట్ల కుంభకోణాలు జరుగుతున్నాయని.. 2 రోజుల్లో ప్రభుత్వ అవినీతి కుంభకోణాన్ని బయటపడపెడతానంటూ బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం ఆయన బీజేపీ రాష్ట్ర



..మిగతా 2 లో

# చైనాలో కొత్త వైరస్ కలకలం

**తరువాయి భాగం:** వ్యాప్తి చెందుతున్నదనే వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం అక్కడ హ్యూమన్ మెటాప్న్యూమోవైరస్ (హెచ్ఎంపీవీ) తీవ్రంగా వ్యాప్తి చెందిందని, కొవిడ్ వెలుగులోకి వచ్చిన సరిగ్గా ఐదేండ్ల తర్వాత మరో ప్రమాదకర వైరస్ వ్యాప్తి చెందుతున్నదని స్థానిక, సామాజిక మాధ్యమాల్లో వార్తలు వస్తున్నాయి. ఈ వ్యాధి కారణంగా అక్కడి దవాఖానలు రోగులతో, మృతులతో శ్మశానాలు నిండిపోతున్నాయని కొందరు ఆందోళన చెందుతున్నారు.ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను ప్రజలు సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేస్తున్నారు. ఈ క్రమంలో కొవిడ్-19, ఇన్‌ఫ్లూయెంజా ఏ, హెచ్ఎంపీవీ, మైకో ప్లాస్మా నిమోనియా లాంటి బహుళ శ్వాసకోస వైరస్‌ల తీవ్ర వ్యాప్తిపై ఒకరికొకరు హెచ్చరికలు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో చైనాలో అత్యవసర పరిస్థితి ప్రకటించారని ప్రచారం జరిగినా అధికారికంగా దానినెవరూ నిర్ధారించ లేదు. ఈ వ్యాధి హెచ్ఎంపీవీ ఫ్లూ లాంటి వ్యాధి లక్షణాలతో ఉంటుందని, కొవిడ్ 19 వ్యాధి లక్షణాలు కూడా ఉంటాయని డాక్టర్లు తెలిపారు. ఆరోగ్య శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ వైరస్ వ్యాప్తి చెందకుండా చర్యలు చేపట్టారు.'చైనా ఇప్పుడు బహుళ వైరస్ వ్యాధులతో బాధపడుతున్నది.

## GENERAL NEWS

# అందరికీ రైతుభరోసా

**తరువాయి భాగం**

వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, సంచాలకుడు గోపి, ఇతర అధికారులు పాల్గొన్నారు. పథకం అమలుపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.

**నో కండీషన్స్..**

ఎకరాల పరిమితి లేకుండా పంటలు వేసే వారందరికీ రైతుభరోసా అందించాలనే అంశంపై సమావేశంలో మంత్రుల్లో ఏకాభిప్రాయం వ్యక్తమైంది. యాసంగిలో 80 లక్షల ఎకరాల్లో పంటలు సాగవుతాయని అధికారులు తెలిపారు. వానాకాలంలో వేసిన 40 లక్షల ఎకరాల పత్తి ఇంకా ఉందని చెప్పారు. సాగుభూముల నిర్ధారణకు ఉపగ్రహ (శాటిలైట్) పరిజ్ఞానం వినియోగిస్తున్నామని, పత్తి పొలాలు సైతం సాగు ప్రాంతాలుగా కనిపిస్తాయని వివరించారు. వరి వేయని చోట రైతులు పిల్లిపెసర, జనుము వంటివి వేస్తారని చెప్పారు. దానిపై భట్టి, మంత్రులు స్పందిస్తూ.. ఏ పంట ఉన్నా శాటిలైట్ సర్వే ప్రాతిపదికన మొత్తం 1.20 కోట్ల ఎకరాలకు పథకం వర్తింపజేయాలని సూచించారు. ఈ లెక్కన 68 లక్షల మంది రైతులు లబ్ధి పొందే వీలుందని అధికారులు చెప్పారు.

రేపు కేబినెట్‌లో తుది నిర్ణయం

తమ సిఫారసులపై శనివారం జరిగే కేబినెట్ సమావేశం తుది నిర్ణయం తీసుకుంటుందని మంత్రివర్గ ఉపసంఘం స్పష్టం చేసింది. తమ సిఫారసులను శుక్రవారం ముఖ్యమంత్రికి అందజేస్తామని, కేబినెట్‌లో చర్చించి పథకం అమలుకు స్పష్టమైన ఆదేశాలు ఇస్తారని ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో ఎకరానికి రూ.7,500 ఇస్తామని పేర్కొన్నా.. ఆర్థిక వనరుల అందుబాటును దృష్టిలో పెట్టుకుని ఎకరానికి రూ.6 వేల చొప్పున సాయం అందించాలనే అభిప్రాయం సమావేశంలో వ్యక్తమైంది. రూ.7,500 చొప్పున ఇవ్వాలని రైతులు కోరే అవకాశం ఉందని అధికారులు తెలపడంతో దీన్ని కేబినెట్‌కు నివేదిస్తామని.. అక్కడ తుది నిర్ణయం తీసుకుంటారని మంత్రులు తెలిపారు. ఎకరానికి రూ.6 వేల చొప్పున ఇవ్వాలని ప్రతిపాదిస్తే మొత్తం 1.20 కోట్ల ఎకరాలకు రూ.7,200 కోట్లు.. రూ.7,500 చొప్పున చెల్లించాల్సి వస్తే రూ.9 వేల కోట్లు అవసరమని అధికారులు పేర్కొన్నారు.

# మూడు నెలల్లో 300 ప్రైవేట్ వీడియోలు?

**తరువాయి భాగం**

మహిళా కమిషన్ గురువారం హాస్టల్లో తనిఖీలు నిర్వహించింది. కాలేజీ ఘటనపై తక్షణమే నివేదిక సమర్పించాలని సైబరాబాద్ కమిషనర్‌కు కీలక ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ఉమెన్ కమిషన్ మెంబర్ పద్మజా రమణ మాట్లాడుతూ.. సీఎంఆర్ గర్ల్స్ కాలేజీలో జరిగిన ఘటనపై స్టూడెంట్స్ స్టేట్మెంట్ రికార్డ్ చేశామని.. పూర్తి వివరాలు ఉమెన్ కమిషన్ చైర్మన్‌కి అందిస్తామన్నారు. ఉమెన్ కమిషన్ చైర్మన్ సుమోటాగా కేసు తీసుకున్నారని.. అటు సీఎంఆర్ కాలేజ్ మేనేజ్మెంట్ కి నోటీసులు ఇచ్చామన్నారు. స్టూడెంట్స్ కొన్ని అనుమానాలు వ్యక్తం చేశారు. ఏం జరిగిందో వాస్తవాలు తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఏదైనా తేడా జరిగితే సీఎంఆర్ కాలేజీ యాజమాన్యంపై సీరియస్ యాక్షన్ ఉంటుందని హెచ్చరించారు.

**300 వీడియోలు రికార్డు చేశారా..?**

ఈ వ్యవహారంలో విస్తుపోయే విషయాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. విద్యార్థులు ఆందోళనకు దిగటంతో.. కాలేజీ దగ్గర రాత్రి సమయంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో.. రంగంలోకి దిగిన పోలీసులు విద్యార్థులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఇదే సమయంలో.. విద్యార్థులు ఆరోపణలను సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు కూడా చేపట్టారు. ఈ మేరకు మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి గురువారం పలు కీలక విషయాలను వెల్లడించారు. హాస్టల్‌లోని వంట సిబ్బందే ఈ దుశ్చర్యకు పాల్పడినట్టు విద్యార్థులు ఆరోపిస్తుండటంతో పాటు.. మెస్‌లో పని చేసే వ్యక్తులు మాత్రమే లోపలికి వచ్చే అవకాశం ఉండటంతో.. ఆ కోణంలోనే విచారణ చేస్తున్నామని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే ఏడుగురిని అదుపులోకి తీసుకుని.. వారికి సంబంధించిన 12 సెల్ ఫోన్లను సీజ్ చేశామని తెలిపారు. ఇప్పటివరకు ఎలాంటి అశ్లీల వీడియోలు లభించలేదని చెప్పుకొచ్చారు. ఈ ఘటనలో విద్యార్థుల స్టేట్‌మెంట్ రికార్డు చేశామని.. అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. అయితే.. హాస్టల్ బాత్‌రూముల్లో కెమెరాలు పెట్టి సుమారు 300 వీడియోలు రికార్డ్ చేశారంటూ విద్యార్థులు కీలక ఆరోపణలు చేస్తుండటం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. అంతేకాకుండా.. హాస్టల్ సిబ్బంది బాత్రూమ్‌ల వెంటిలేటర్ల నుంచి వీడియోలు తీశారని.. ఈ విషయం వార్డెన్‌కు కూడా చెప్పామని విద్యార్థులు చెబుతున్నారు. కానీ.. హాస్టల్ వార్డెన్ మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించి.. తమపైనే అసభ్యకరంగా మాట్లాడారని బాధిత స్టూడెంట్లు ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్ బాత్రూమ్ వెంటిలేటర్ పై చేతి గుర్తులు దీనికి మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. బయటి నుంచి కెమెరా పెట్టినట్లు అద్దంపై ఆనవాళ్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి. రెండు మూడు చోట్ల కెమెరా పెట్టినట్లుగా అనుమానం కలుగుతోంది. బాధ్యులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. సీక్రెట్ వీడియోలు సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేస్తే.. తమ పరిస్థితేంటని విద్యార్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశ్తున్నారు. ఈ వ్యవహారంపై కాలేజీ యాజమాన్యం వెంటనే స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు. కాలేజీని మూసివేయాలంటూ విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి.

**హాస్టల్ వార్డెన్ అరెస్ట్..**

సీఎంఆర్ కాలేజీ హాస్టల్ వార్డెన్ ప్రీతిరెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. హాస్టల్‌లో జరుగుతున్న ఘటనలకు ఆమెనే కారణమని ఆరోపణలు రావడంతో అరెస్ట్ చేసి ప్రశ్నిస్తున్నారు. అయితే ఈ ఘటనపై వెంటనే స్పందించిన కాలేజీ యాజమాన్యం ఓ విచారణ కమిటీ వేసినట్లు పోలీసులకు తెలిపింది. కానీ విద్యార్థుల ఎంతకు తగ్గకపోవడం, వార్డెన్ ప్రీతి రెడ్డిపై అనుమానంతో పాటు ఆరోపణలు చేయడంతో.. గురువారం సాయంత్రం ఆమెను అరెస్ట్ చేశారు. అలాగే బాలికల హాస్టల్ బాత్ రూమ్ పక్కే వంట సిబ్బంది రూమ్ ఉండటంతో.. వాళ్లే వీడియోలు తీసి ఉంటారని విద్యార్థినులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీంతో పోలీసులు ఈ కోణంలో కేసు నమోదు చేసుకుని సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. ప్రీతిరెడ్డిని కాలేజి నుంచి సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే.

# మంత్రుల అవినీతి బయటపెడతా

**తరువాయి భాగం**

కార్యాలయంలో మాట్లాడుతూ, వేల కోట్ల కుంభకోణంలో మంత్రుల హస్తం ఉందని.. పూర్తి అధారాలతో కుంభకోణాన్ని బయటపెడతానన్నారు. తాను బయటపెట్టబోయే కుంభకోణాలపై సీఎం రేవంత్ రెడ్డి ఎలా రియాక్ట్ అవుతారు? ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూస్తానన్నారు. రేవంత్ రెడ్డీ సినిమా డైలాగ్‌లకు మాత్రమే పరిమితమయ్యారని ఆరోపించారు. 2024 మొత్తం కాంగ్రెస్ మోసాల సంవత్సరంగా మారిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇకనైనా బుద్ధి మార్చుకోవాలని హితవు పలికారు. రైతులకు ఇచ్చిన మొదటి హామీ రైతు భరోసాను కాంగ్రెస్ అమలు చేయలేక పోయిందన్నారు. రాష్ట్రంలోని రైతుల సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఘోరంగా విఫలమైందన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిపోయింది. అయినా ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. కనీసం కొత్త సంవత్సరం అయినా గుర్తు తెచ్చుకుని నెరవేర్చాలన్నారు. ఏడాది పాటు ప్రజలను ఇబ్బందులు పెట్టి కనీసం ఇచ్చిన హామీలు కూడా నెరవేర్చడం లేదని.. ఈ దుర్మార్గాలను ఇకనైనా వీడి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. సర్కార్ ప్రజాస్వామ్య పద్ధతిని వీడాలని ప్రజలు కోరుకుంటున్నారని.. గత ఖరీఫ్‌లో రైతు భరోసా ఇవ్వలేదు.. ఇప్పుడు రబీ సీజన్ లో అయినా ఇస్తారా.. మాయ మాటలతో మోసం చేయడం తప్పా అని మండిపడ్డారు.





# ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**ఆమనగల్లు, విశాల భారతి :**

కడ్తాల్ మండల కేంద్రంలోని కడ్తాల్ ప్రీమియర్ లీగ్ సిజన్ 3 బటర్ ఫ్లై సిటీ మైదానంలో అట్టహసంగా ప్రారంభమైంది. కడ్తాల్ ప్రీమియర్ లీగ్ సిజన్ 3 ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, కల్వకుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలుపు ఓటములను క్రీడాకారులు సమానంగా తీసుకొని మరింత ఉత్సాహంతో ముందుకు వెళ్ళాలన్నారు. క్రీడల్లో కల్లా క్రికెట్ ఆట చాలా ప్రాముఖ్యత ఉంటుందని, ఈ క్రీడలో మనిషి శరీరం మొత్తం కూడా వ్యాయామం చేయడం జరుగుతుందని కాబట్టి క్రికెట్ ఆటవల్ల మనిషికి మానసిక శక్తి ఎక్కువగా ఉంటుందని చెప్పారు. ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గత నెలలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయన్నారు. ప్రతిభ గల క్రీడాకారులను గ్రామస్థాయి నుండీ జాతీయ స్థాయి వరకు ప్రోత్సహించడం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల సహకారం అందిస్తుందని అన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలోని క్రీడా మైదానం ఎర్పాటు చేయడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, ఆమనగల్ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి భీఖ్యా నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహా, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, సేవాలాల్ అధ్యక్షుడు లక్ష్మయ్య, ఎస్సీ సెల్ బ్లాక్ అధ్యక్షులు రామకృష్ణ, ఎస్సీ సెల్ మండల పోతుగంటి అశోక్, బీసీ సెల్ అధ్యక్షుడు యాదయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బాలరాజు, టౌన్ వర్కింగ్ అధ్యక్షుడు రామ చందర్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు షాబుద్దీన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోసు రవి, టౌన్ అధ్యక్షుడు భాను కిరణ్ నాయకులు జాంగిర్ బాబా, జగన్ యాదవ్ క్రీడాకారులు పాల్గోన్నారు.

# మీ పోరాటం అద్భుతం..

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

కాంగ్రెస్ పార్టీ తుగ్లక్ విధానాలపై, నిరంకుశ పాలనపై, హామీలను ఎగవేసిన మోసపూరిత ప్రభుత్వ తీరుపై మన పోరాటం కొనసాగిద్దామని గులాబీ శ్రేణులకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. గత ఏడాది కాలంగా కాంగ్రెస్ సర్కార్ పాలనా వైఫల్యాలను ఎండగట్టిన పార్టీ శ్రేణులకు ఆయన నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా సందేశమిచ్చారు. కాంగ్రెస్ పార్టీ మూసీలో మూటలవేట నుంచి లగచర్ల లడాయి వరకూ అన్యాయం జరిగిన ప్రతిచోటా బాధితుల పక్షాన గట్టిగా నిలబడి ఎదుర్కొన్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. గతేడాది కాంగ్రెస్ నిరంకుశ పాలనపై గులాబీ సైనికులు పోరాట స్ఫూర్తిని కనబరిచారని.. హామీల ఎగవేత, మోసపూరిత చర్యలను అడ్డుకోగలిగామన్నారు. ప్రభుత్వం తీరుపై మన పోరాటాన్ని ఇలాగే కొనసాగిద్దాం... నిరసనలు చేపడుతూనే రానున్న రోజుల్లో మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెదించేదాకా పోరాటం సాగిద్దామని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ తోబుట్టువుల్లారా.. అంటూ గురువారం 'ఎక్స్'వేదికగా పార్టీ శ్రేణులకు కేటీఆర్ సందేశం పంపారు. బీఆర్ఎస్ పోరాటం వల్లే అదానీ ఆశజూపిన రూ.100కోట్లను ప్రభుత్వం వెనక్కి ఇవ్వాల్సి వచ్చిందని, లగచర్ల లడాయి.. యావత్‌దేశం ముందు నియంతృత్వ కాంగ్రెస్‌ను దోషిగా నిలబెట్టిందన్నారు.

# 8, 9వ తేదీల్లో విచారణకు రావాల్సిందే

**తరువాయి భాగం**

గడువు కావాలని కోరారు. దాంతో వారిద్దరి విచారణను తాత్కాలికంగా వాయిదా వేసి కొత్త తేదీలతో ఈడీ అధికారులు మళ్లీ నోటీసులు జారీ చేశారు. ఫార్ములా ఈ రేసు నిర్వహణకు మంత్రి మండలి ఆమోదం లేకుండా, ఆర్బీఐ అనుమతి తీసుకోకుండానే నిధులు మళ్లించారన్న ఆరోపణపై మాజీ మంత్రి కేటీఆర్, హెచ్ఎండీఏ పూర్వ కమిషనర్ అర్విందకుమార్, హెచ్ఎండీఏ విశ్రాంత చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిలపై అవినీతి నిరోధకశాఖ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. నిధుల మళ్లింపు, విదేశాలకు నిధుల చెల్లింపునకు సంబంధించి ఈడీ మరో కేసు నమోదు చేసింది. గురువారం బీఎల్ఎన్ రెడ్డి, శుక్రవారం అర్వింద్‌కుమార్, ఈ నెల 7న కేటీఆర్‌లు తమ ఎదుట విచారణకు హాజరుకావాలంటూ ఈడీ నోటీసులు జారీ చేసింది. బీఎల్ఎన్ రెడ్డిని విచారించేందుకు గురువారం ఈడీ అధికారులు సిద్ధమయ్యారు. చివరి నిమిషంలో ఆయన... అనివార్యకారణాల వల్ల హాజరుకాలేకపోతున్నానని, మూడు వారాల గడువు కావాలని అధికారులకు మెయిల్ పంపారు. అంత సమయం ఇవ్వడం సాధ్యంకాదని, ఈ నెల 8న హాజరుకావాలంటూ ఈడీ అధికారులు బదులిచ్చారు. అర్వింద్‌కుమార్ కూడా శుక్రవారం తాను హాజరుకాలేనని, రెండు వారాల గడువు కావాలని ఈడీని కోరారు. రెండు వారాలు కుదరదని, 9వ తేదీన హాజరుకావాలంటూ అధికారులు ఆయనకు కూడా సమాచారం ఇచ్చారు. 7వ తేదీన కేటీఆర్‌ను విచారించనుండగా మర్నాడు బీఎల్ఎన్ రెడ్డిని, ఆ తర్వాతి రోజు అర్వింద్‌కుమార్‌ను విచారించనున్నారు. మరోపక్క ఈడీ తన దర్యాప్తును యథావిధిగా కొనసాగిస్తూనే ఉంది. అనిశా కూడా ఇప్పటికే ఈ కేసులో ఫిర్యాదుదారుగా ఉన్న పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ వాంగ్మూలాన్ని నమోదు చేసింది. ఆ ప్రతిని ఈడీ అధికారులు సేకరిస్తున్నారు. ఇప్పటికే అనిశాకు లేఖ రాసినట్లు తెలుస్తోంది. నిబంధనలు ఏం చెబుతున్నాయి, ఉల్లంఘనలు ఎక్కడ జరిగాయి, ఇందుకు బాధ్యులు ఎవరన్న వివరాలను ఏసీబీ అధికారులు దానకిశోర్ వాంగ్మూలం ద్వారా సేకరించినట్లు సమాచారం. ఈడీ అధికారులు ఇదే వాంగ్మూలాన్ని దర్యాప్తులో వినియోగించుకోనున్నారు.



# అందరికీ ఒకటే న్యాయం

**తరువాయి భాగం**

ఆయన కీలక సూచనలు చేశారు. ప్రభుత్వ ప్రాధాన్యాలతోపాటు ప్రభుత్వంపై ప్రజలకు ఒక భరోసా కల్పించేందుకు అవలంభించాల్సిన విధానాలను వివరించారు. "రాష్ట్రవ్యాప్తంగా పోలీసు స్టేషన్లలోని సిబ్బంది పనితీరు, వ్యవహార శైలిపై ఎప్పటికప్పుడు నివేదికలు సేకరించాలి. ఇందుకోసం ప్రతి పోలీస్ స్టేషన్‌కు ఒక 'క్యూఆర్' కోడ్ ఇవ్వాలి. ఫిర్యాదు చేయడానికి ఎవరైనా పోలీసు స్టేషన్‌కు వెళ్లారని అనుకుందాం. అప్పుడు అక్కడి సిబ్బంది వారితో వ్యవహరించిన విధానాన్ని తెలిపేందుకు ఈ క్యూఆర్ కోడ్ ఉపయోగపడనుంది. దానిని స్కాన్ చేయగానే.. ఫోన్‌లోనే పలు ప్రశ్నలతో కూడిన ఒక పేజీ రావాలి. సంబంధిత వ్యక్తులు తమ అభిప్రాయాన్ని అందులో నమోదు చేస్తారు. ఇలా వచ్చిన అభిప్రాయాలను క్రోడీకరించి, వాటిపై ప్రభుత్వం ఒక నిర్ణయం.. ఆపై చర్యలు తీసుకుంటుంది" అని తెలిపారు.

**తెలంగాణ ఒక బ్రాండ్‌గా మారాలి..**

"ట్రాఫిక్ నియంత్రణ నుంచి మహిళల రక్షణ, వర్షపు నీటిని ఒడిసిపట్టడం, డ్రగ్స్, గంజాయిని అరికట్టే అంశం వరకూ ప్రతీ విషయంలో తెలంగాణ ఒక బ్రాండ్‌గా మారాలి. అందుకోసం అందరం కలిసికట్టుగా కృషి చేద్దాం. ఇతర రాష్ట్రాలు కూడా ఏదైనా అంశంపై అధ్యయనం చేయాలంటే రాష్ట్రంవైపు చూడాలి. ఆ విధంగా రాష్ట్రాన్ని ఒక బ్రాండ్‌గా తయారు చేద్దాం" అని సీఎం రేవంత్ రెడ్డి పలు శాఖల ఉన్నతాధికారులకు నిర్దేశించారు. తెలంగాణ భవిష్యత్తు అభివృద్ధిలో శాంతిభద్రతల విభాగానిదే కీలకపాత్ర అని, ఈ విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని పోలీసు శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. ముఖ్యంగా డ్రగ్స్, గంజాయి కట్టడికి మరింత పటిష్ఠ చర్యలు తీసుకోవాలని, తెలంగాణను గంజాయి లేని రాష్ట్రంగా మార్చాలని తేల్చి చెప్పారు. మహిళల రక్షణకు పెద్దపీట వేయాలని, ఇప్పటికే అందుబాటులో ఉన్న 'షీ టీమ్'లను మరింత పటిష్ఠం చేయాలని చెప్పారు. మహిళలకు ప్రభుత్వంపై ఒక భరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను మరింతగా వినియోగించుకోవాలని సూచించారు.

# అన్నదాతలకు సున్నంపెట్టే యత్నాలు

**తరువాయి భాగం**

ఆరోపించారు. ఎలాంటి షరతులు లేకుండా బేషరతుగా రైతులందరికీ రైతు భరోసా నిధులు ఇవ్వాలని ఎమ్మెల్సీ కల్వంకుంట్ల కవిత రా ష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పథకానికి నిబంధనలు విధిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి అన్నదాతలను మరింత ఇబ్బందులకు గురిచేయాలని చూస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో గురువారం బీఆర్ఎస్ బోధన్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. రైతు భరోసా పథకానికి కూడా దరఖాస్తులను స్వీకరించాలని ప్ర భుత్వం నిర్ణయించాలని అనుకోవడం దారుణమని పేర్కొన్నారు. రైతులను వ్యవసాయం చేసుకోనిస్తారా లేదా ప్రభుత్వ కా ర్యాలయాల చుట్టూ తిప్పుకుంటూ తిప్ప లు పెడుతారా? అని కవిత ప్రశ్నించారు. కేసీఆర్ రైతాంగాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటే, కాంగ్రెస్ పాలకులు రైతాంగాన్ని అవస్థలపాలు చేస్తున్నారని చెప్పారు. షరతులు, నిబంధనల పేరిట లక్షలాది మంది రైతులకు పెట్టుబడి సాయాన్ని ఎగవేసే యత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. రైతు సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసిందని మండిపడ్డారు. ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర వ్య తిరేకతను మూటగట్టుకున్నదని తెలిపారు.

**స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరేయాలి..**

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, ఇతర హామీల అమలు కోసం అందరం గళమెత్తుదామని ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు. మహిళలకు నెలకు రూ. 2,500, 18 ఏళ్లు నిండిన ఆడబిడ్డలకు స్కూటీలు, కల్యాణలక్ష్మి కింద తులం బంగారం ఇస్తామన్న హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని ధ్వజమెత్తారు. రుణమాఫీ పేరిట రైతులను మోసం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు రైతు భరోసాకు షరతులు విధించి దగా చేసేందుకు సిద్ధమయ్యారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాం గ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని, ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శుక్రవారం,
03.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## నూతన సంవత్సర శుభాకాంక్షలు కలెక్టర్ సర్

సూర్యాపేట,విశాలభారతి:

రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ నూతన సంవత్సరం సందర్భంగా.. సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ ను గురువారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చెవిటి వెంకన్న యాదవ్ మాట్లాడుతూ నూతన ఏడాదిలో ప్రజల అందరు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు, 2025 ఏడాదిలో కష్టాలను అధిగమిస్తూ సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామని ఆయన పేర్కొన్నారు. కొత్త ఆశలు, కొత్త ఆకాంక్షలతో ఉత్సాహంగా కొత్త సంవత్సరంలోకి అడుగు పెడుతున్న ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మంత్రులకు, నాయకులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాలలో పాలుపంచుకుంటామని తెలిపారు.

# GENERAL NEWS



# పేటలో ఘనంగా గోవిందమాల మండల పూజ

- **గోవింద నామస్మరణలతో మారుమోగిన వేంకటేశ్వర స్వామి దేవాలయం**

సూర్యాపేట, విశాలభారతి

జిల్లా కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో గురువారం గోవింద మాల భక్త బృందం ఆధ్వర్యంలో మండల పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాల ఆచార్యులు, అర్చక బృందం స్వామివారికి 108 కలశములతో తిరుమంజన స్నపనం పాలు, పెరుగు, తేనె, నెయ్యి, పండ్లరసాలు, శుద్ధోదకం, గంధోదకం, పుష్పోదకం, ఫలోదకములతో ధూప దీపాలతో ఘనంగా మండల పూజ నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేక అభిషేక మండపంలో అలంకరించి అభిషేకించి పది రకాల పూలతో, పండ్లతో అర్చనలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. తదనంతరం భక్తులందరికీ అన్న ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు హరిచరణ్ ఆచార్యులు,శ్రీహరి ఆచార్యులు, సంకర్షణ ఆచార్యులు,ఫణికుమార్ ఆచార్యులు ,గోవింద మాల భక్తులు శ్రీనివాస్,నాగరాజు, చంద్రశేఖర్, రమేష్,బూర నాగరాజు,బూడిద శేఖర్, వెంకటాచారి, ఫణి కుమార్, ఆండాలు గోష్టి, వికాస తరంగిణి మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకలు

- **పట్టణ కాంగ్రెస్,జిల్లా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు**

సూర్యాపేట, విశాల భారతి

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రెడ్ హౌస్ లో నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకలను జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, మున్సిపల్ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ అంజద్ అలి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరెణి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, పీసీసీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ చింతమళ్ల రమేష్, మున్సిపల్ కౌన్సిలర్ వేములకొండ పద్మ, జిల్లా సేవాదళ్ చీఫ్ ఆలేటి మాణిక్యం, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ ఓబీసీ అధ్యక్షుడు రావుల రాంబాబు, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు పిడమర్తి రాజు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం వెంకన్న,అరుణ్ కుమార్, చెంచల నిఖిల్,ఊట్కూరి దివ్య,గడ్డం శిరీష,నరేంద్రుని శ్రీధర్, కృష్ణమూర్తి, వీరబోయిన సతీష్, కొండూరు మహేష్, ఇజ్రార్,సాజిద్ నీడ్స్, షాదం దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజారోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యత

ఆమనగల్లు, విశాల భారతి :

ప్రజారోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కడ్తాల్ మండల పరిధిలోని పెద్ద వేములోని భావితండా కు చెందిన బాణావత్ జ్యోతి అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ దవాఖానాలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని పెద్ద వేములోని బావి తాండ మాజీ ఉప సర్పంచ్ స్వాతి గోపి నాయక్, ఇస్లావత్ బాబులాల్ నాయక్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బాధితురాలికి వైద్య ఖర్చుల కోసం రూ 2.50 లక్షల ఎల్ఓసి చెక్కును మంజూరు చేయించారు. ఈ మేరకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి,నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి,సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు చల్ల వంశీచంద్ రెడ్డి సమక్షంలో బాధిత కుటుంబ సభ్యులకు ఎల్ఓసి అందజేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్, ఆమనగల్లు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, రాష్ట్ర గిరిజన నాయకులు హనుమ నాయక్, కర్తాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బిచ్చ నాయక్, కాంగ్రెస్ నాయకులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి. పాల్గొన్నారు.

# సివిల్ సప్లై హమాలీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

బాల్కొండ, విశాల భారతి

సివిల్ సప్లైహమాలీలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని సిపిఎంఎల్ జిల్లా కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం భీమ్‌గల్ మండలంలోని బాబా నగర్ గోదాం వద్ద రెండో రోజు నిరవధిక సమ్మెలో భాగంగా మోకాలపై నిలబడి నిరసన చేస్తున్న హమాలీలకు సిపిఎంఎల్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎంఎల్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లైకమిషనర్ తో 4 అక్టోబర్ 2024 జరిగిన చర్చలో భాగంగా క్వింటాలకు రూ.26 ఉన్నటు వంటి హమాలీ రేటు 29కి పెంచుతూ అంగీకరించడం జరిగిందని తెలిపారు. అలాగే రెండు జతల బట్టలు,కుట్టు కూలీతో సహా ఇస్తామన్నారు.ప్రతి సంవత్సరం దసరా బోనస్ తో పాటు స్వీటు రేట్లు పెంచుతామని పెండింగ్లో ఉన్న 10 నెలల కమిషన్ రేట్,10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం,ఆరోగ్య హెల్త్ కార్డులు ఇస్తామని రాష్ట్ర సివిల్ సప్లైకమిషనర్, పౌరసరఫరల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి హమాలీ సోదరులతో జరిగిన చర్చలో అంగీకరించడం జరిగిందని అన్నారు. ఒప్పంద ప్రకారం జీవో ఇవ్వకపోవడం శోచనీయమని,ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సివిల్ సప్లైహమాలీలతో జరిగిన ఒప్పంద ప్రకారం జీవో విడుదల చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలీలు రాజన్న, పోశెట్టి ,శేఖర్,తుక్కారం,అనంత్, ఫయాజ్,రాహుల్,హరీష్,వీరికి మద్దతు తెలిపిన సిపిఎంఎల్ నాయకులు పాల్గొన్నారు.





# సీఎం రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

- **మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు**

బాల్కొండ, విశాల భారతి:

నూతన సంవత్సరం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని హైదరాబాద్ లో నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ,మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి,రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యం రెడ్డి, వైస్ చైర్మన్ నర్సా రెడ్డి,ముప్కల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైడి రవి కూడా శుభాకాంక్షలు తెలిపారు.

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసిన నాయకులు:**

నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యం రెడ్డి, వేల్పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, వేల్పూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం నర్సా రెడ్డి, ముప్కాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మగిడి ముత్యం రెడ్డి, వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జెడి రవి రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బాల్కొండ నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురై, అర్ధాంతంగా నిలిచిపోయిన రోడ్లను పూర్తి చేయాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.



# జూనియర్ కళాశాల రోడ్డు వెడల్పు పొడిగించాలి

- **ఎన్ఎస్యుఐ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత**

బాల్కొండ, విశాల భారతి

ప్రభుత్వ జూనియర్ కళాశాల రోడ్డు వెడల్పు పొడిగించాలని కోరుతూ గురువారం ఎన్ఎస్యుఐ విద్యార్థి నాయకులు భీమ్‌గల్ మున్సిపల్ కమిషనర్ వై.రామకృష్ణ,తహసిల్దార్ మహమ్మద్ షబ్బీర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్యుఐ జిల్లా ఉపాధ్యక్షుడు సయ్యద్ రెహమాన్ మాట్లాడుతూ ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం భీమ్‌గల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 12 ఫీట్ల సీసీ రోడ్డు మంజూరు చేయడం జరిగిందని,ఈ రోడ్డును కూడా మున్సిపాలిటీ నిబంధనల ప్రకారం 30 ఫీట్ల రోడ్డు మంజూరు చేయాలని కోరారు. రానున్న రోజుల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని కొరుతు ఎన్ ఎస్యుఐ విద్యార్థి నాయకులు అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ విద్యార్థి నాయకులు ఈశ్వర్,రిశ్వంత్,వికాస్, హరీష్,విజయ్,శశి,కైఫ్,ఇబ్రహీం,అభినవ్, రోమన్ తదితరులు పాల్గొన్నారు.




# మహిళలు స్వశక్తితో ఎదగాలి

- **ధరణి ఫ్యాషన్స్ బోటినిక్స్ ఫ్యాషన్ హబ్ ప్రారంబించిన డియస్పి**

సూర్యాపేట, విశాల భారతి

ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా మహిళలు స్వశక్తితో ఎదగాలని సూర్యాపేట డిఎస్పీ జి.రవి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వసుంధర షాపింగ్ మాల్ సమీపంలో నిర్వాహకులు కె, శ్వేత రవి, ఆధ్వర్యంలో గురువారం నూతనంగా ఏర్పాటుచేసిన ధరణి ఫ్యాషన్స్ బోటినిక్స్ ఫ్యాషన్ హబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధరణి ఫ్యాషన్స్ బోటిక్విస్ ఫ్యాషన్ హబ్ లో మగ్గం వర్క్ బ్లౌజులు లేటెస్ట్ డిజైన్ లతో మిషన్ ఎంబ్రాయిడరీ వర్క్స్ అందుబాటులో ఉన్నాయని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఫ్యాషన్ హబ్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని చెప్పారు. స్వయ కృషితో ఉపాధి పొందేలా ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ భారతి, నారాయణరాజు, పాలడుగు గిరి, పాలడుగు రవి, ఝాన్సీ, ప్రియాంక పాల్గొన్నారు.

# గ్రామాలలో కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించడం అభినందనీయం

- **మాజీ ఐపీఎస్ అధికారి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి**

ఆమనగల్లు, విశాల భారతి :



గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు వైద్య సేవలు అందించడంలో ప్రస్తుత ప్రభుత్వాలు ఘోరంగా విఫలం చెందుతున్నాయని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఐపీఎస్ అధికారి, బిఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ లు అన్నారు. గురువారం కడ్తాల్ మండల కేంద్రంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, జరుపుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ కామినేని ఆసుపత్రి వారి సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని ముఖ్య అతిథిగా వచ్చిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ విడుదల రజిని సాయిచంద్, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ గుప్తా, జరుపుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఎల్ హెచ్ పి హెచ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, డిసిసిబి చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మంచి ఉద్దేశంతో నాటి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హైదరాబాద్ నలుదిక్కుల నాలుగు అత్యాధునిక టీమ్స్ ఆసుపత్రులు మంజూరు చేసి పనులు ప్రారంభించడం జరిగిందని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించిన ఘనత గత ప్రభుత్వానిదేనన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో ప్రభుత్వాసుపత్రుల్లో మందుల కొరత తీవ్రంగా బాధిస్తుందన్నారు. బస్తి దవాఖానాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మంచి ఉద్దేశంతో అప్పటి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు గ్రామాల్లో దవఖానాలను ప్రారంభిస్తే.. ప్రస్తుత ప్రభుత్వం బస్తీ, పల్లె దవఖానాలను గాలికి వదిలేసిందని విమర్శించారు. గ్రామాల్లో ఇలాంటి స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగపరుచుకొని ఆరోగ్యంగా ఉల్లాసంగా జీవించాలని కొనియాడారు. ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు విద్య, వైద్యం అందిన నాడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ప్రజలు ఆరోగ్యంగా జీవించడం వారి హక్కు అని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేసి గ్రామీణ ప్రాంతాల్లో ఉంటున్న ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి వారి ఆరోగ్యాలను కాపాడాలని గుర్తు చేశారు. సుమారుగా 650 మంది రోగులను వైద్యులు ఉప్పల అఖిల్, ఉప్పల అనిల్, మాధవిలు కామినేని ఆసుపత్రి వైద్య సిబ్బంది సహకారంతో పరీక్షించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా వైద్య సేవలు అందించిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఉప్పల వెంకటేష్ గుప్తా, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దశరథ్ నాయక్, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా లను మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిలు అభినందించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు బాచిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీ ఆనంద్, కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, మాజీ ప్రజా ప్రతినిధులు నరేందర్ రెడ్డి, అశోక్, నిర్మల శ్రీశైలం గౌడ్, రమేష్, కిష్టా నాయక్, పరమేష్, సురేష్, మహేష్, మహేష్, మహేష్, గంప శ్రీనివాస్, అంజి, శ్రీకాంత్, రాఘవేందర్, నరసింహ, రాములు తదితరు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం,
03.01.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




## తీవ్ర మనస్థాపంతో యువకుడు మృతి



**బాల్కొండ, విశాల భారతి**

సొంత ఇల్లు లేదని తీవ్ర మనస్థాపానికి లోనై యువకుడు మృతి చెందిన సంఘటన భీమ్‌గల్ మండలం గోన్ గోప్పుల గ్రామంలో చోటుచేసుకుంది. భీమ్‌గల్ ఎస్సై మహేష్ తెలిపిన వివరాల ప్రకారం గోన్ గోప్పుల గ్రామానికి చెందిన బొప్పెన శ్రీధర్(29) అనే యువకుడు గ్రామంలో సొంత ఇల్లు లేదని,ఇంకా పెళ్లి కాలేదని తీవ్ర మనస్థాపానికిలోనై, జీవితంపై విరక్తిచెంది బుధవారం అతని పాత ఇంటి పైకప్పు దూలానికి వైట్ కలర్ కాటన్ బట్టతో ఉరి వేసుకొని చనిపోయాడని, మృతుని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.



## అయ్యప్ప స్వాములు సన్మానించిన బత్తుల విప్లవ గౌడ్

**చౌటుప్పల్, విశాలభారతి:**

పట్టణ కేంద్రంలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలోని శ్రీ అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం ఘనంగా జరిగింది. 41 రోజులపాటు అయ్యప్ప స్వామి వారి మాల ధరించి దీక్ష చేపట్టిన అయ్యప్ప స్వాములకు గురుస్వామి ఇరుముడి కట్టుకొని దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్వాములు యాత్రకు బయలుదేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ గౌడ్, ఇరుముడితో కేరళలోని శబరిమలై వెళుతున్న అయ్యప్ప మాలదారుల సందర్భాన్ని పురస్కరించుకొని వారిని సన్మానించి అయ్యప్పస్వామి దర్శించుకొని క్షేమంగా రావాలని ఆ అయ్యప్పస్వామి కృపాటాక్షములు వారికి ఎల్లప్పుడూ ఉండాలని ఆ భగవంతున్ని మనసారా వేడుకున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు తూర్పునూరి నరసింహ గౌడ్, చెవగోని మహేష్‌గౌడ్, గురుస్వాములు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు గిఫ్ట్ ప్యాకెట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**మణుగూరు, విశాలభారతి:**



మండల పరిధిలోని మణుగూరు జెడ్పీ హై స్కూల్ లో గ్రేస్ సర్వీస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో గురువారం నాడు ఎమ్మెల్యే పాయ వెంకటేశ్వర్లు హై స్కూల్ లో విద్యార్థులకు రగ్గులు హైజని గిఫ్ట్ ప్యాకెట్లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రేస్ సర్వీస్ సొసైటీ వారు అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. తల్లిదండ్రులు లేని పిల్లలను చదివిస్తూ నిరుపేద కుటుంబాల పిల్లలకు ఉచిత విద్యను అందిస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న గ్రేస్ సొసైటీ అధ్యక్షులు ఏం ఎల్ ప్రసాద్ ని వారి సంస్థను అభినందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు పెద్దపీట వేసిందని ఈ హై స్కూల్ కి 20 లక్షల ఖర్చుతో మంచినీటి సదుపాయం విశాలమైన గ్రౌండ్ కి ఉపాధ్యాయుల కోరిక మీద నిధులు మంజూరు చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చామని అన్నారు. విద్యార్థులు ఆటపాటలలో కూడా ఉత్సాహంగా పాల్గొనాలని ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని ఉన్నత శిఖరాలకు చేరి మంచి ఉద్యోగాలు సాధించి భారత దేశానికి మీ కుటుంబానికి ఆదర్శంగా నిలవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏం యు ఓ స్వర్ణలత , హై స్కూల్ హెడ్మాస్టర్ నాగజ్యోతి ,గ్రేస్ సర్వీస్ సొసైటీ అధ్యక్షులు ఏం ఎల్ ప్రసాద్, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## చెరుకూరు ఇసుక ర్యాంపు నిర్వహించాలి

- గిరిజనులు ఎంపీడీవో కు వినతి

**వాజేడు, విశాలభారతి:**

మండల పరిధిలోని చెరుకూరు గ్రామంలో మంజూరైన ఇసుక ర్యాంపు నిర్వహణ కొనసాగించాలని అక్కడి గిరిజనులు ఎంపీడీవో విజయకు గురువారం వినతి పత్రం అందజేశారు. ఇటీవల పీస గ్రామసభ నిర్వహించి గ్రామసభ ఆమోదం పొందిన తర్వాత కొంతమంది రేగులపాడు గిరిజనులు ఇసుక ర్యాంపు నిర్వహించదు అంటూ అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారు. గిరిజనులకు అందరికి ఉపయోగపడి గిరిజన కుటుంబాలకు ఆదాయం సమకూర్చే ఇసుక క్వారీని నిర్వహించాలని కోరుతూ వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, చెరుకూరు గిరిజనులు పాల్గొన్నారు.



## వాహనదారులు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- ఈ బయ్యారం ఎస్సై రాజ్ కుమార్

**పినపాక, విశాలభారతి:**

రోడ్డు భద్రత నియమాలను ఉల్లంఘించి, వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తప్పవనిఏడూళ్ళ బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ వాహనదారులను హెచ్చరించారు. గురువారం ఎటూరునగరం నుండి మణుగూరు ప్రధాన రహదారిపై బీటీపీఎస్ ఎదురుగా వాహన తనికీలు చేపట్టారు. రాయల్ ఎన్ఫీల్డ్ ద్విచక్ర వాహనాలపై అధిక శబ్దంతో వాహనదారులను ఇబ్బంది పెడుతున్న, వారిని నిరోధించి వారిపై తక్షణ చర్యలకు ఉపక్రమించారు. ఎస్సై రాజ్ కుమార్. బుల్లెట్ బైక్ సైలెన్సర్ మార్చి జాతీయ రహదారిపై వాహన దారులను భయభ్రాంతులకు గురి చేయడమే కాకుండా ధ్వని కాలుష్యం చేస్తూ ప్రమాదకరంగా బైక్ నడుపుతూ ఇతర వాహనదారులను ఇబ్బంది కి గురిచేస్తున్న, వాహనదారులను, బీ టి పి ఎస్ పవర్ ప్లాంట్ వద్ద ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించినందుకు, జరిమానాలు విధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఆర్పీఎఫ్,పోలీసులు పాల్గొన్నారు.



## భీమ్‌గల్ టీఎన్జీవో యూనిట్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు నియామకం

- అధ్యక్షుడిగా కుంట శ్రీనివాస్, ఉపాధ్యక్షుడుగా పురస్తు నరేష్

**బాల్కొండ, విశాల భారతి**

భీమ్‌గల్ ఐకేపీ మండల సమాఖ్య కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన భీమ్‌గల్ టీఎన్జీవో యూనిట్ అసోసియేషన్ అధ్యక్షుడు కుంట శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పురస్తు నరేష్ లను ఎంపిడిఓ సంతోష్ కుమార్, మండలం ఐకేపీ, సమాఖ్య ఉద్యోగులు, గ్రామ సమాఖ్య వివోఏలు అందరు కలిసి వారిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కుంట శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పురస్తు నరేష్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు నాశెట్టి సుమన్ ఆధ్వర్యంలో టీఎన్జీవో నిజామాబాద్ జిల్లా కార్యాలయంలో భీమ్‌గల్ యూనిట్ లోని 9 మండలాలకు చెందిన ఉద్యోగుల సమక్షంలో మమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా భీమ్‌గల్ యూనిట్ అన్ని శాఖల ఉద్యోగులకు వారు ధన్యవాదాలు తెలిపారు. యూనిట్ లోని ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు వచ్చిన జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ ఆధ్వర్యంలో పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం రవీందర్, సీసీలు గంగసాయిలు,గడాల రఘుపతి, భాస్కర్,గంగాధర్,సుమలత,లలిత,గణేష్, ముత్యం,మండల సమాఖ్య అధ్యక్షులు కావ్య,లక్ష్మి,గ్రామ సమాఖ్య వివోఏలు పాల్గొన్నారు.



## వాజేడు తాసిల్దార్ పదవీ విరమణ

**వాజేడు, విశాలభారతి:**

మండల తాసిల్దార్ గా విధులు నిర్వహించిన వీరభద్ర ప్రసాద్ డిసెంబర్ 31న పదవి విరమణ పొందారు. ఆయనకు రెవిన్యూ డిపార్ట్మెంట్ నుంచి గురువారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత 33 సంవత్సరాలు రెవిన్యూ శాఖలో పనిచేసే అనేక సేవలు అందించిన ఆయన విధి నిర్వహణపై ప్రశంసల వర్షం కురిపించారు. పదవి విరమణ పొందిన ఆయన కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో జీవించాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ చంద్రవర్మ ఆర్ ఐ కుమార్ స్వామి ములుగు జిల్లాలోని అన్ని మండలాల తాసిల్దారులు రెవిన్యూ సిబ్బంది , కాంగ్రెస్ పార్టీ నాయకులు దంతులూరు విశ్వనాథ ప్రసాద్ బాబు కాకర్లపూడి విక్రాంత్ వత్సవాయి జగన్నాధ రాజు,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట, విశాల భారతి**

నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో విరాజిల్లాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకాంక్షించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా అధికారులు, వివిధ ఉద్యోగ సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తూ అభివృద్ధిని వేగవంతంగా జరిగేందుకు అధికారులు తోడ్పడాలని ,ప్రజలతో మమేకమవుతూ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ పి. రాంబాబు, రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ ,డి ఎఫ్ వో సతీష్ కుమార్, డి ఆర్ డి ఓ వీవి అప్పారావు, సి పి ఓ ఎల్ కిషన్, డి ఎం హెచ్వో కోటచలం ,ఆర్డీవో వేణుమాధవ్, హుజూర్నగర్ శ్రీనివాసు ,కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి, పి ఆర్ ఈఈ వెంకటయ్య, ఎస్సీ అభివృద్ధి అధికారి బి. లత, టీఎన్జీవో అధ్యక్షులు జానీ మియా, సెక్రెటరీ దున్న శ్యామ్, ప్రజా ప్రతినిధులు, మేళ్లచెరువు శివాలయం కమిటీ సభ్యులు, కలెక్టరేట్లోని అన్ని కార్యాలయాల సిబ్బంది ఉన్నారు.




## బీసీ విద్యార్థుల సమర శంకరావన్ని విజయవంతం చేయాలి

- పెండింగ్ స్కాలర్ షిప్ లను విడుదల చేయాలి
- జిల్లా జనరల్ సెక్రెటరీ ద్యాగ శేఖర్

**బాల్కొండ, విశాల భారతి**

పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలంటూ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జనవరి 8న ఇంద్రపార్క్ వద్ద నిర్వహించే బిసి విద్యార్థుల సమర శంఖారావం కరపత్రాలను బిసి విద్యార్థి సంఘం నిజామాబాద్ జిల్లా జనరల్ సెక్రెటరీ ద్యాగ శేఖర్ పటేల్ భీమ్‌గల్ ఎస్ఆర్ జూనియర్ కాలేజ్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ద్యాగ శేఖర్ మాట్లాడుతూ తక్షణమే గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న సుమారుగా రూ.4.500 కోట్ల ఫీజు రియాబర్స్మెంట్ స్కాలర్ షిప్ లను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ మైనారిటీ విద్యార్థులకు ఏ విధంగానైతే స్కాలర్ షిప్ వస్తుందో, అదేవిధంగా బీసీ విద్యార్థిలకు కూడా ర్యాంకుతో సంబంధం లేకుండా పూర్తి ఫీజులను రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. బీసీ గురుకులాలకు, సంక్షేమ వసతి గృహాలలో సొంత భవనాలు నిర్మించి మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. బీసీలకు ప్రవేట్ యూనివర్సిటీలలో రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు. పూలే ఓవర్సీస్ స్కాలర్షిప్ మంజూరు సంఖ్యను పెంచాలన్నారు. హైదరాబాద్ లో 10 ఎకరాలలో పూలే నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి బీసీ విద్యార్థి నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి బీసీ విద్యార్థుల సమర శంకరాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మనోహర్,మహేష్, రుచిత్,కార్తీక్,నితిన్,భార్గవ్,భారత్, రిషిత,వరుణ్,సందేశ్ పాల్గొన్నారు.

## పుష్పగుచ్చాలిచ్చి కళాశాలకు రావాలని కోరిన అధ్యాపకులు

**నేరేడుచర్ల, విశాలభారతి:**



ఇంటర్ విద్య ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచుటలో భాగంగా గురువారం నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుల ఆధ్వర్యంలో విద్యార్థులకు , వారి తల్లిదండ్రులకు పుష్పగుచ్చాలిచ్చి కళాశాలకు క్రమం తప్పకుండా రావాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ విద్య ఉన్నతాధికారులు తీసుకున్న నిర్ణయంలో భాగంగా దీర్ఘకాలికంగా గైరాజరవుతున్న విద్యార్థులు, అప్పుడప్పుడు గైర్హాజరు అవుతున్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టిప్రభుత్వం పెట్టడం జరిగింది. ఇలాంటి విద్యార్థుల కోసం అధ్యాపకులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వారిని కళాశాల రప్పించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ ఆధ్యాపకులు మద్దిమడుగు సైదులు మాట్లాడుతూ పేద,మధ్యతరగతి విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ కళాశాలల బలోపేతానికి కృషి చేయాల్సిందిగా కోరారు. ప్రతిరోజు విద్యార్థులు కళాశాలకు వస్తే విద్యపై మంచి పట్టు సాధించి ఉత్తమ ఫలితాలతో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కర్ణాటీ శ్రీనివాస్, ఎం.ప్రసాద్,ఎన్ నరసింహ చారి,కే.అపర్ణ తదితరులు పాల్గొన్నారు.



శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గ్రేటర్ హైదరాబాద్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు, వనస్థలిపురం ప్రశాంత్ నగర్ శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవాలయం చైర్మన్ సంరెడ్డి భుజంగరెడ్డి.

ఎల్బీనగర్ విశాల భారతి:

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన జెల్లా రమేష్ గౌడ్



**విశాలభారతి, హైదరాబాద్:** గురువారం మాడ్గుల మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన జెల్లా రమేష్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



నూతన సంవత్సరం సందర్భంగా రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి.

ఎల్బీనగర్ విశాల భారతి

# 'రైతు సంక్షేమమే ధ్యేయంగా మోదీ పాలన'

- పీఎం కిసాన్ యోజన పథకం నిధులు పెంచడం హర్షణీయం'
- బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్'




**తుర్కయంజాల్, విశాలభారతి:** రైతు సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర సర్కార్ పనిచేస్తోందని, రైతులను ఆదుకోవడమే ధ్యేయంగా ప్రధాని మోదీ అనేక చర్యలు తీసుకుంటున్నారని బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్ అన్నారు. రైతు సంక్షేమం కోసం మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను హర్షిస్తూ తుర్కయంజాల్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బోసుపల్లి ప్రతాప్ మాట్లాడుతూ రైతులను అభివృద్ధి పథంలో తీసుకెళ్లడమే లక్ష్యంగా పీఎం కిసాన్ యోజన పథకం నిధులను రూ.6వేల నుంచి రూ.10వేలకు పెంచారని అన్నారు. అదేవిధంగా సేంద్రీయ ఎరువులపై సబ్సిడీని పెంచడం హర్షనీయమన్నారు. గతంలో ఇచ్చే సబ్సిడీ కంటే నూతన సంవత్సరంలోరూ.3,850కోట్లను పెంచారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను, మోదీ చేస్తున్న అభివృద్ధి ఫలాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరువచేసేందుకు బీజేపీ కార్యకర్తలు, నాయకులు విశేషంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. దీనితో పాటు తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో పార్టీ సంస్థాగత నిర్మాణానికి సభ్యత్వ నమోదు, బూత్ కమిటీల ఎంపిక పూర్తయినట్లు తెలిపారు. మొత్తం 52 బూత్‌లకు గాను 29 బూత్ కమిటీలు పూర్తిచేశారని, మొత్తం 5,900 సభ్యత్వం పూర్తయినట్లు వెల్లడించారు. 42మంది క్రియాశీల సభ్యులను నమోదు చేశామన్నారు. మిగతా బూత్ కమిటీలను వారం రోజుల్లో పూర్తిచేసి రాష్ట్ర కార్యాలయానికి పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా కోశాధికారి బచ్చిగళ్ల రమేష్, బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు తూళ్ల నర్సింహ గౌడ్, ఎఫ్ఎస్‌సీఎస్ వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, కందాల బలదేవ్‌రెడ్డి, ఎలిమినేటి నర్సింహారెడ్డి, యూసుఫ్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు కొమిరిశెట్టి భిక్షపతి, గజ్జల నర్సింహారెడ్డి, సింగిరెడ్డి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## అశోక గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ లో ఘనంగా ఏ-హబ్ ప్రారంభోత్సవం

**పెద్ద అంబర్ పేట, విశాలభారతి:** అబ్దుల్లా పూర్ మెట్ లోని అశోక గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ లో గురువారం ఏహబ్( అశోక హబ్) ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, ఐటీ, పరిశ్రమల శాఖ ఎమర్జింగ్ టెక్నాలజీస్ డైరెక్టర్ లంక రమాదేవి ముఖ్య అతిథులుగా హాజరై ఏహబ్ ప్రారంభించారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ మాట్లాడుతూ..వినూత్న ఐడియాలతో బిజినెస్ మొదలు పెట్టాలనుకునే యువ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవసరమైన సలహాలు, కావలసిన ఆఫీస్ స్పేస్ తో పాటు కావలసిన అన్ని రకాలుగా సాయం అందించేందుకు ఏ హబ్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అశోక గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ నోముల అశోక్ కుమార్, సెక్రటరీ అర్జున్, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## "వైభవోపేతంగా అయ్యప్ప మహాపడి"

- అన్నదాన కార్యక్రమం నిర్వహించిన జైన్ శ్రీరామ్ రెడ్డి
- అయ్యప్ప నామస్మరతో మార్మోగిన ఆలయం

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో సింగమలై సన్నిధానంలో ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా అయ్యప్ప స్వామి మహా పడిపూజ , ఇరుముడి కార్యక్రమం గురువారం వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని జైన్ శ్రీరామ్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 1200 మందికి పైగా భక్తులు పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి సంకీర్తనలు భజనలు అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి పల్లకీసేవ నిర్వహించారు. ఈ కార్యక్రమం గురుస్వామి చందర్ స్వామి ఆధ్వర్యంలో ఇరుముడి పూజ నిర్వహించారు. కంచకట్ల భాస్కర్ గురుస్వామి, మడుపు శివ సాయి గురుస్వామి, ముత్యాల రమేష్‌సాగర్, మహేష్ సాగర్, ముదిగొండ నరసింహ సుమారు 25 మంది అయ్యప్ప స్వామి మాలధారణ చేసిన స్వాములు పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, అదిభట్ల మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు పల్లె గోపాల్ గౌడ్, ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి చందు, వైస్ చైర్మన్ బర్ల మంగమ్మ జగదీశ్వర్, కౌన్సిలర్ మంద సుధాకర్, జెర్కోనీ బాలరాజ్, బిఆర్ఎస్ జిల్లా విభాగం నాయకుడు నిట్టు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఏబి బర్ధన్ 9వర్ధంతి

- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** అబ్దుల్లాపూర్ మెట్టు మండలంలోని రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్3 భూ పోరాట కేంద్రంలో సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఏబి బర్ధన్ 9వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి చిత్రపటానికి పూలమాలలు నివాళుర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ అజ్మీర హరిసింగ్ నాయక్, కె నర్సింహ్మా, డి .ప్రసాద్, సైదులు ముదిరాజ్, వినోద్ నాయక్, వీరేష్, శంకర్ నాయక్, నరసింహ, మహిళా సమైక్య నాయకురాలు కాటి అరుణ, దేవమ్మ, సుభద్ర,ప్రజా సంఘాల నాయకులు,భూ పోరాట కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## "నూతన క్యాలెండర్ ఆవిష్కరణ"

- ఎస్టియూటీఎస్ రంగారెడ్డి జిల్లా క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** ఇబ్రహీంపట్నం శాసనసభ సభ్యుడు మల్‌రెడ్డి రంగారెడ్డి ఎస్టియూటీఎస్ రంగారెడ్డి జిల్లా క్యాలెండర్ ను గురువారం హైద్రాబాద్ లోని తన నివాసంలో ఆవిష్కరించారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎస్టియూటీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందం గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి పాండురంగారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, రాజమణి, భార్గవి, శంకర్ మాతంగి, ఏఐఎస్టిఎఫ్ నాయకులు పరమేష్, పురుషోత్తం రెడ్డి , ఎస్టీయూ నాయకులు రాజశేఖర్, నారాయణ, నరేందర్, బాలకృష్ణ, అశోక్ రెడ్డి, తిరుమలేష్, వెంకటయ్య, తిరుమలేష్, గఫార్ రిటైర్డ్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే గాంధీని కలిసి శుభాకాంక్షలు తెలిపిన మైనార్టీ నాయకులు



**కూకట్ పల్లి, విశాలభారతి:** శేరిలింగంపల్లి నియోజక వర్గ ఎమ్మెల్యే, పీఏసి ఛైర్మన్ ఆరెకపూడి గాంధీని గురువారం వివేకా నంద నగర్ డివిజన్ పరిధిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ మైనార్టీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో తెలుగు రాష్ట్రాల ప్రజలతోపాటు నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెంది, దేశానికే ఆదర్శంగా నిలవాలన్నారు. డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి నిత్యం కృషి చేస్తానని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ఏ సమస్యలైన తమ దృష్టికి రాగానే పరిష్కరిస్తున్నామని అన్నారు .ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు, సంక్షేమ సంఘం నాయకులు నజీర్ భాయ్, నాయకులు మహమూద్ భాయ్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** యాచారం మండలంలోని నందివనపర్తి సబ్ స్టేషన్ పరిధిలోనీ 11 కేవీ ఫీడర్ అయ్యవారి గూడ , నజ్దిక్ సింగారం గ్రామాల్లో నేడు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మండల ట్రాన్ కో ఏఈ జీవన్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ మరమత్తులో నేపథ్యంలో గృహాలకు, వ్యవసాయ పోలాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు. దీనికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.



## భాజాపా అభివృద్ధి కోసం కృషి చేయాలి

- బీజేవైఎం ఇబ్రహీంపట్నం అసెంబ్లీ కన్వీనర్ వన్నవాడ రవీందర్ రెడ్డి
- బీజేపీ బూత్ అధ్యక్షుడిగా వన్నవాడ శివప్రసాద్ రెడ్డి , నారోజు మాధవ చారి ఎంపిక

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** భారతీయ జనతా పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని బీజేవైఎం ఇబ్రహీంపట్నం అసెంబ్లీ కన్వీనర్ వన్నవాడ రవీందర్ రెడ్డి అన్నారు. యాచారం మండలంలోని నజ్దిక్ సింగారం గ్రామంలో స్థానిక ఎన్నికల కమిటీని ఎన్నుకున్నారు. 34 వ బూత్ అధ్యక్షుడిగా శివప్రసాద్ రెడ్డి , 35 వ బూత్ అధ్యక్షుడిగా నారోజు మాధవ చారీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన ఉంటుందన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, వార్డు మెంబర్లు , ఎంపీటీసీ , జడ్పిటిసి లను సైతం కైవసం చేసుకునేందుకు కార్యకర్తలు పార్టీ శ్రేణులు కష్టపడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులూ విజయ్ కుమార్ ,శ్రీనివాస్ , ప్రకాష్ , శ్రీకాంత్ , మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి తోటి విద్యార్థుల సాయం

**దేవరుప్పల, విశాల భారతి** దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి గ్రామానికి చెందిన బత్తిని వీరయ్య మంగళవారం మరణించగా గురువారం వీరయ్య కూతురు బత్తిని సుమలతతో చదువుకున్న తోటి విద్యార్థులు, తమ బాధ్యతగా కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం, నిత్యవసర వస్తువులు సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి మాకు వీలైనంత కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.




## ఫ్యాన్స్‌కు పూనకాలే..

నందమూరి బాలకృష్ణ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం డాకు మహారాజ్ . ఎన్‌బీకే 109 గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాబీ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం.ఇందులో భాగంగా ముందుగా అందించిన అప్‌డేట్ ప్రకారం డాకు మహారాజ్ థర్డ్ సింగిల్ దబిడి దిబిడి సాంగ్ లాంచ్ చేశారు. అన్‌స్టాపబుల్ మాస్ బ్లాస్ట్ సాంగ్‌లో బాలకృష్ణ, ఊర్వశి రౌటేలా కాంబోలో సాగే స్టైలిష్ మాస్ డ్యాన్స్ అభిమానులకు పూనకాలు తెప్పించడం ఖాయమని విజువల్స్ చెప్పకనే చెబుతున్నాయి. కాసర్ల శ్యామ్ రాసిన ఈ పాటను థమన్, వాగ్దేవి పాడారు. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేశాడు.ఈ చిత్రంలో బాబీ డియోల్ విలన్‌గా నటిస్తుండగా..శ్రద్దా శ్రీనాథ్, ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. టెక్సాస్‌లోని డల్లాస్‌లో జనవరి 4న Texas Trust CU Theatreలో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించనున్నారు. మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన హై ఎనర్జిటిక్ FIERCE Track నెట్టింట వైరల్ అవుతోంది. దబిడి దిబిడి సాంగ్ పై మీరూ ఓ లుక్కేయండి మరి.




## భైరవం టీంకు నాని సపోర్ట్..

ఉగ్రం ఫేం విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న తాజా ప్రాజెక్ట్ భైరవం. నారా రోహిత్ , బెల్లంకొండ శ్రీనివాస్, మంచు మనోజ్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. అదితీ శంకర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా నుంచి మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన బెల్లంకొండ శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ ఫస్ట్ లుక్ పోస్టర్లు నెట్టింట వైరల్ అవుతున్నాయి. కోనసీమ అందాల మధ్య వచ్చే బ్యూటీఫుల్ లవ్ ట్రాక్ అప్‌డేట్ అందించారు మేకర్స్. బెల్లంకొండ, అదితీ శంకర్ కాంబోలో సాగే ఓ వెన్నెల పాటను న్యాచురల్ స్టార్ నాని లాంచ్ చేయబోతున్నాడు. జనవరి 3న సాయంత్రం 4:05 గంటలకు పాటను లాంచ్ చేస్తున్నట్టు ప్రకటించారు. హీరోహీరోయిన్లు పడవలో వెళ్తూ పాట పాడుకుంటున్న సాంగ్ లుక్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. థ్రిల్లింగ్ యాక్షన్ ప్యాక్‌డ్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో మనోజ్ గజపతిగా కనిపించబోతుండగా.. నారా రోహిత్ వరద పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కేకే రాధామోహన్ నిర్మిస్తున్నారు. ఈ మూవీకి శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నాడు.



## కాంచన-4లో పూజా

రెండేళ్లుగా మంచి విజయం కోసం నిరీక్షిస్తోంది అగ్ర కథానాయిక పూజాహెగ్డే. గత ఏడాది ఈ భామ తెరపై కనిపించలేదు. సినిమాల ఎంపికలో సెలెక్టివ్‌గా ఉండాలని నిర్ణయించుకున్నానని, అందుకే కాస్త బ్రేక్ తీసుకున్నానని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పింది. ప్రస్తుతం ఈ భామ భారీ సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉంది. తమిళంలో దళపతి విజయ్, సూర్య చిత్రాల్లో నాయికగా అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నది. ఈ సినిమాలు తనకు బ్రేక్‌నిస్తాయని, నాయికగా తిరిగి పూర్వ వైభవాన్ని సొంతం చేసుకుంటానని ధీమా వ్యక్తం చేస్తోంది. తాజాగా ఈ అమ్మడు తమిళంలో మరో బంపరాఫర్‌ను చేజిక్కించుకుంది. రాఘవ లారెన్స్ 'కాంచన-4' చిత్రంలో పూజా హెగ్డే కథానాయికగా నటించనుందని గత కొద్దినెలలుగా వార్తలొస్తున్నాయి. తాజా సమాచారం ప్రకారం ఆమె దాదాపుగా ఖరారయ్యారని తెలిసింది. ఇందులో పూజాహెగ్డే డెవిల్ రోల్‌లో నటించనుందని అంటున్నారు. త్వరలో ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన రానుంది.

## ధనుష్ 'ఇడ్లీ కడై' ఫస్ట్ లుక్ రిలీజ్




గతేడాది 'కెప్టెన్ మిల్లర్', 'రాయన్' వంటి సినిమాలతో సూపర్ హిట్‌లను అందుకున్నాడు ధనుష్. రాయన్ సినిమాతో అయితే మెగఫోన్ పట్టి మరోసారి దర్శకుడిగా నిరుపించుకున్నాడు. అయితే ఆయన దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'ఇడ్లీ కడై (ఇడ్లీ కొట్టు)'. ఈ చిత్రంలో ధనుష్ ప్రధాన పాత్రలో నటిస్తూ.. దర్శకత్వం వహిస్తున్నారు.ఈ సినిమాను డాన్ పిక్చర్స్ నిర్మిస్తుండగా.. నిత్యమీనన్ కథానాయికగా నటిస్తుంది. అయితే న్యూ ఇయర్ కానుకగా ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ ఫస్ట్ లుక్ చూస్తుంటే.. గ్రామీణ నేపథ్యంలో తీర్చిదిద్దుతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ సినిమాను సమ్మర్ కానుకగా.. ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. ఈ సినిమాతో పాటు ఇళయరాజా బయోపిక్, శేఖర్ కమ్ముల కుబేరా సినిమాలో నటిస్తున్నాడు ధనుష్.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.